
# కారంచేడు మృతులకు నివాళి

**ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త:** కారంచేడు మారణకాండ జరిగి 40 సంవత్సరాలు గడుస్తుందని పీబీఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త ఎం.అరుణ్‌కుమార్ అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆదివారం ప్రబుద్ధభారత్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి 223వ వారం నిత్యపూల మాళ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు చల్లాపురం నారాయణ విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాళ వేసి నివాళలు అర్పించారు. కారంచేడు మారణకాండలో ప్రాణాలు కోల్పోయిన మృతవీరులకు నివాళులు అర్పించారు. పిబిఐ మేడ్చల్ జిల్లా సమన్వయకర్త అరుణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం భారత రాజ్యాంగపీఠికపై అందరూ ప్రమాణం చేశారు. ఈకార్యక్రమంలో బండారు రాందాస్, తోక బాలయ్య, మీసాల రాజేశ్‌కుమార్, అంజయ్య, గణేశ్‌గౌడ్, కృష్ణంరాజు, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త


# అక్రమ మద్యం స్వాధీనం

**ఘట్‌కేసర్, జూలై 20, ప్రభాతవార్త:** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని సమాచారం రావడంతో వెళ్లి తనిఖీ చేశారు. ఓఇంటి పక్కన బహిరంగ ప్రదేశంలో అక్రమంగా మద్యం అమ్ముతుండగా తుల్పునూరి జైహింద్‌గౌడ్ (51)ను అదుపులోకి తీసుకొని విచారించగా సమీపంలోని వైన్స్ షాప్‌లో మద్యం కొనుగోలు చేసి బాలాజీనగర్‌లో అధిక ధరలకు విక్రయించి సులభంగా డుబ్బులు సంపాదిస్తున్నట్లు అంగీకరించాడు. 30 సీసాలు ఇంపియల్‌బ్లూ (180ఎంఎల్), 12 ఆఫీసర్ చాయిస్ (180ఎంఎల్), 24 కెకె వైన్ విస్కీ (180ఎంఎల్) మొత్తం 66 మద్యం సీసాలను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు. ఎక్కడైనా అక్రమంగా మద్యం విక్రయాలు జరిపితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ శేఖర్ సూచించారు.



ఆఫీసర్స్ కాలనీలోని వెంకట్ రెడ్డి ఇంట్లో..పినపాక ప్రభాకర్ ఇంట్లో విరబూసిన బ్రహ్మ కమలం పుష్పాలు

## షాద్‌నగర్‌లో బ్రహ్మ కమలం

# గుబాళింపు

### ఒకేసారి విరబూసిన 22 పుష్పాలు

**షాద్‌నగర్-ప్రభాతవార్త :** బ్రహ్మ కమలం ఒక దైవిక పుష్పం..ఇది చాలా అరుదైన పుష్పం.. రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోయే ప్రత్యేకత ఈ పుష్పం సొంతం.. బ్రహ్మ కమలం మతపరమైన ప్రాముఖ్యం.. పౌరాణిక నేపథ్యం ఉంది. ఈ అరుదైన పుష్పం షాద్‌నగర్ పట్టణంలని ఆఫీసర్స్ కాలనీలో నివాసం ఉండే సునీత, వెంకట్ రెడ్డి దంపతుల ఇంటిలో, పినపాక ప్రభాకర్, మంగాదేవి స్వగృహంలో ఒకేసారి గుత్తులు గుత్తులుగా వికసించి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. వెంకట్‌రెడ్డి గృహంలో 22 పుష్పాలు వికసించగా, పినపాక ప్రభాకర్ ఇంట్లో 11 పుష్పాలు వికసించాయి. ప్రకృతిలో రకరకాల పువ్వులుండగా అందులో బ్రహ్మ కమలం ఒకటి. ఈ పుష్పాలకు హిందూ మతంలో విశిష్ట స్థానం ఉంది. హిమాలయాల్లో కనిపించే ఈ అరుదైన మొక్కను ఇప్పుడు కొందరు ఇంట్లో కూడా పెంచుకుంటున్నారు. మొగ్గ తొడిగిన తర్వాత రెండు, మూడు వారాలకు ఈ బ్రహ్మ కమలం వికసిస్తుంది. అయితే ఈ అరుదైన పుష్పం రాత్రి సమయాల్లో మాత్రమే వికసిస్తాయి.. ఉదయానికి వాడిపోతాయి. అయితే బ్రహ్మ కమలాలు వికశించేప్పుడు వచ్చే పరిమళం చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. వారి వారి ఇళ్లల్లో వికసించిన ఈ పుష్పాలు ఒకటి కాదు రెండు కాదు ఒకేసారి ఏకంగా 22 పుష్పాలు విరబూసాయి. ఈ పువ్వులు పూసిన ఇంట్లో సమస్యలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక నమ్మకంతో పాటు ఈ పువ్వులు పూసే స్థలాన్ని పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ మొక్క ఉన్న ఇంట్లో లక్ష్మీదేవి నివాసం ఉండడంతో పాటు ఆనందం, శాంతి, శ్రేయస్సు లభిస్తాయని నమ్ముతారు.

# చేదెక్కిన చెరకు

- మరో మూడు నెలల్లో చేతికి రానున్న దిగుబడి
- పంట అమ్ముకునేందుకు అందుబాటులో లేని ఫ్యాక్టరీలు
- ప్రభుత్వాల ప్రోత్సాహం లేక జిల్లాలో పరిశ్రమలు లాకౌట్
- పొరుగు జిల్లాలకు దిగుబడి తరలించటమే శరణ్యం
- రైతులపై పెను భారం అవుతున్న రవాణా ఖర్చులు
- ఒకప్పుడు జిల్లాలో 40 వేల ఎకరాలలో చెరకు సాగు
- నేడు 8 వేల ఎకరాలకే పరిమితం



**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జిల్లా రైతులు చెరుకు పంటకు దూరమ వుతున్నారు. ప్రతియేటా సాగు విస్తీర్ణత పరిశీలి స్తుంటే వారి పరిస్థితి అర్థమవుతోంది. పండిం చిన పంట అమ్ముకునేందుకు ఫ్యాక్టరీలు అందు బాటులో లేవు. పైగా గిట్టుబాటు ధరలు కూడా లభించడం లేదు. మరో మూడు నెలల్లో చెరుకు పంట చేతికి వస్తుంది. యేడాది పాటు సాగు చేస్తే దిగుబడులు వస్తాయి. ప్రతి రెండేళ్లకు ఒకసారి చెరుకు సాగు చేస్తుంటారు. ఒకసారి విత్తుకుంటే రెండు పంటలు చేతికి వస్తాయి. గతంలో దేదిప్యమానంలా వెలుగొందిన చెరుకు ఫ్యాక్టరీలు ఇప్పుడు ఉనికిని కోల్పోయాయి. వికారాబాద్ జిల్లాలోనూ మూడు చెరుకు ఫ్యాక రీలు మూతపడ్డాయి. ప్రభుత్వాల ప్రోత్సాహం లభించక లాకౌట్ అయ్యాయి.

ఇపుడు పొరుగు జిల్లాల ఫ్యాక్టరీలకు చెరుకు తరలిస్తున్నారు. స్థానికేతర రైతులకు అక్కడ న్యాయం జరుగడం లేదు. రోజుల తరబడి వేచి చూస్తేగానీ తూకం జరుగడం లేదు. యాజమాన్యాలు నిర్ణయించిన ధరకే చెరుకు అమ్ముకోవాలని రైతులు వాపోతున్నారు. సంగారెడ్డి, జహీరాబాద్, కొత్తకోట, కర్నాటకలోని యాద్గిర్, బీదర్ ఫ్యాక్టరీలకు తరలి స్తున్నారు. కర్నాటకలో ఫ్యాక్టరీల యజమానులు సక్రమంగా చెల్లింపులు చేయనందున రైతులు సంగారెడ్డి పరిశ్రమ వైపు మొగ్గు చూపుతున్నారు. వికారాబాద్ జిల్లాలో బం ట్వారం, మర్పల్లి, కోటపల్లి, మోమిన్‌పేట, పెద్దేముల్ మండలాలు సంగారెడ్డి జోన్‌లోకి వ స్తాయి. గత్యంతరం లేక నష్టం వచ్చినా చెరుకు విక్రయిస్తున్నామని వాపోతున్నారు. జిల్లాలో 40 వేల ఎకరాలలో చెరుకు సాగు చేసేవారు. కేవలం నాలుగు మండాల్లోనే ఈస్థాయిలో సాగు విస్తీర్ణత ఉండేదని రైతులు గుర్తు చేస్తున్నారు. పరిస్థితుల కారణంగా సాగు మందగించింది. ఇపుడు కేవలం 8 వేల ఎకరాలలోపే పండిస్తున్నారు. తొర్మామిడి, మర్పల్లి, మోమిన్‌పేట ప్రాంతాలలో ఐదు వేల ఎకరాలకే పరిమితం చేశారు. పరిశ్రమ నెలకొల్పితే చెరుకు పంటకు పూర్వ వైభవం వస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ నేతలు తొర్మామిడి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి అంటున్నారు. నాయకులు ముందుకు వస్తే రైతులను భాగస్వామ్యం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పినా ఎవరూ రాలేదన్నారు.

**ఒకప్పుడు మూడు పరిశ్రమలు**

జిల్లాలో ఒకప్పుడు మూడు ఫ్యాక్టరీలు చెరుకు గానుగాడించాయి. తొర్మామిడి, మోమిన్‌పేట, సిరిపురం ప్రాంతాలలో నెలకొల్పిన మధ్యతరహా చెరుకు ఫ్యాక్టరీలు రైతులకు మేలు చేకూర్చాయి. సకాలంలో చెల్లింపులు జరిపి ప్రోత్సాహం అందించాయి. అప్పట్లో ప్రభుత్వాల ప్రతికూల విధానాల వల్ల క్రమంగా ఫ్యాక్టరీలు మూత పడ్డాయి. సిరిపురం, మోమిన్‌పేట పరిశ్రమలు మూడు దశాబ్ధాల క్రితమే మూతపడ్డాయి. తొర్మామిడి ఫ్యాక్టరీని 2002 వరకు నడిపించి మూసివేశారు. మర్పల్లి మండలం సిరిపురం గ్రామానికి చెందిన దివంగత మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి వల్ల ఫ్యాక్టరీలకు కొంతవరకు ప్రోత్సాహం లభించిందని ఇప్పటికీ రైతులు గుర్తు చేస్తున్నారు. గతంలో ఉన్న ఫ్యాక్టరీల వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మంది ఉపాధి పొందారు.

**ఫ్యాక్టరీకి రూ.100 కోట్ల అంచనా ?**

చెరుకు ఫ్యాక్టరీ ఏర్పాటుకు రూ.100 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. సంగారెడ్డి జోన్‌లో ఉన్న మూడు మండలాలకు విముక్తి కల్పించేందుకు ప్రభుత్వ జోక్యం అవసరం. కోటపల్లి, మోమిన్‌పేట, ధారూరు, పెద్దేముల్, యాలాల, పరిగి, బొంరాస్‌పేట, బషీరాబాద్, తాండూరు మండలాల్లో పుష్కలంగా నీటి వసతులు ఉన్నాయి. కాగ్నా, కాకరవేణి నదులు ప్రవహిస్తున్నాయి. అంతేకాకుండా ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఇక్కడ రైతులు కంది, వరి, పత్తి, వేరుశనగ, పెసర, మినుము, జొన్న, శనగ, పంటలు అధికంగా పండిస్తారు. పలు ప్రాంతాలలో కూరగాయలు, పూల పంటలపై ఆధారపడ్డారు. యేడాదికి చేతికి వచ్చే చెరుకు పంటను ఇంకా కోటపల్లి, పెద్దేముల్ మండలాల్లో పండిస్తున్నారు. మిగిలిన మండలాల రైతులకు చెరుకు పంట పట్ల పూర్తి స్థాయి అవగాహన లేదని చెబుతున్నారు.

# వైభవంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

### వెంకటేశ్వర స్వామికి అష్టదళ పాద పద్మారాధన సేవ

**కొడంగల్, జూలై 20 ప్రభాతవార్త :** కొడంగల్ శ్రీవేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు భక్తుల కొలాహలం మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం టీటీడీ అర్చక బృంధం అద్వర్యంలో శాస్త్రోక్తంగా శతకలిశాభిషేకం, హోమం, పవిత్ర ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి విశేష అలంకరణలతో అష్టదళ పాద పద్మారాధన సేవ నిర్వహించారు. 108 వెండి పుష్పాలతో స్వామివారికి ఓం నమో శ్రీ వేంకటేశాయ నమః అంటూ అర్చకులు అష్టోత్తర శతనామార్చన వైభవోపేతంగా నిర్వహించారు.అనంతరం శ్రీవేంకటేశ్వ స్వామివారి పవిత్ర మండపంలోని యాగశాలకు వేంచేపుచేశారు.అక్కడ హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు చేపట్టారు.ఉదయం వేళల్లో స్వామివారి వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు.పాలు,పెరుగు,తేనే,చందనం,పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు.అనంతరం రాత్రి వరకు యాగశాలలో విశేష హోమాలు,వైదిక కార్యక్రమాలు నిర్వహించారు.స్వామివారి పవిత్రోత్సవాలకు కొడంగల్‌తో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు.



స్వామివారికి అభిషేక పూజలు చేస్తున్న అర్చకులు

# దాడి చేసిన వారిని శిక్షించాలి

**తాండూరు, జూలై 20, ప్రభాతవార్త:** తాండూరు మండలం చెనిగేష్‌పూర్ గ్రామంలో ఎరుకల కులానికి చెందిన మహిళను మానసకంగా వేధింపులకు గురిచేసి వారి కుటుంబంపై దాడి చేసిన అగ్రకుల పెత్తం దారులను వెంటనే ఆరెస్టు చేసి శిక్షించాలని సిఐటియు శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు చంద్రయ్య డిమాండ్ చేశారు. ఆదివారం వారు మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత సిఎం సొంత జిల్లా వికారాబాద్‌లో ఎస్సీ, ఎస్టీ, కులాల వారిపై దౌర్జ్యంగా దాడులు చేసి కులం పేరుతో దూషించినా వారిపై కేసులు పెట్టకుండా ఎలాంటి చర్యలు తీసుకోకుండా పోలీసులు పక్షపాతంగా వ్యవమారిస్తున్నారని ఆరోపించారు. తాండూరు మండలం చెనిగేష్‌పూర్ గ్రామంలో ఎరుకల కులానికి చెందిన మహిళను మానసికంగా వేధింపులకు గురిచేశారన్నారు.

## వాడ వాడల ఆడబిడ్డల

# భక్తి పారవశ్యం..

నెత్తిన బోనమెత్తిన ఆడబిడ్డల భక్తి పారవశ్యం.. ఒంటి నిండా పసుపు ధరించి, ముఖానికి మెరిసే రంగులద్ది, చేతిలో కొరడా ఝుళిపిస్తూ పోతరాజుల వీరంగం.. డప్పు చప్పుళ్లు, పోరగాళ్ల చిందుల నడుమ ఆదివారం రంగారెడ్డి జిల్లాలో పలు చోట్ల బోనాల పండుగ జోరుగా సాగింది.

- బోనమెత్తిన పట్నం
- వెల్లివిరిసిన ఆధ్యాత్మిక వాతావరణం
- పచ్చని తోరణాలతో కళకళ
- అమ్మ సన్నిధిలో పూజలు



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న చేవెళ్ల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి ్మ ప్రవీణ్ కుమార్



ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

**చేవెళ్ల, జులై 20, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని శంకర్ పల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ్మ ప్రవీణ్ కుమార్ అన్నా రు. శంకర్ పల్లి మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆమె పాల్గొని పోచమ్మ, ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించు కున్నారు. అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండి అందరు సంతోషంగా ఉండాలని కోరుకు న్నారు. మునిసిపల్ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**షాబాద్‌లో..**

**షాబాద్, జులై 20, ప్రభాతవార్త:** షాబాద్ మండల పరిధిలోని చర్లగూడ గ్రామంలో మైసమ్మ బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఊరు, వాడ ఏకమై డప్పు, వాయిద్యాలతో పోతురాజుల విన్యాసాలతో సుమారుగా 60 బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మైసమ్మ తల్లికి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని దేవతను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, వినాయక సేవ సమితి సభ్యులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని మైసమ్మ బోనాల పండుగను ఘనంగా జరిపారు.

**పోచమ్మ ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు**

**షాద్‌నగర్ :** బోనాల పండగను పురస్కరించుకొని పట్టణంలోని 6వ వార్డులో గల పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు విజయ్ కుమార్ రెడ్డి, లత శ్రీశైలం గౌడ్, నాయకులు మంగ శంకర్, భాను శర్మ, శ్రీను, శ్రీశైలం, అమర్‌నాథ్ రెడ్డి, బ్యాంకు వెంకటయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, శివ, వెంకన్న బాబు, కిరణ్, బబ్లు రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్, అన్మారి రాజు, దినేష్, సుధీర్, మధు, గుట్ట రాజు, శబరీష్, నరసింహ్మా, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

**భక్తి భావానికి ప్రతీక బోనాల పండుగ**

**షాద్‌నగర్ :** తెలంగా ప్రజలు జరుపుకునే బోనాల పండగ భక్తి భావానికి ప్రతీకగా నిలుస్తుందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం బోనాల పండగ సందర్భంగా పట్టణంలోని 6వ వార్డు సాయిబాబా కాలనీలోని పోచమ్మ దేవాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆకాక్షించినట్లు తెలిపారు.

**కేశంపేట, జులై 20 ప్రభాతవార్త :** భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించడం మన సంస్కృతికి నిలువెత్తు నిదర్శనం కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆదివారం బోనాల పండుగను గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, మాజీ కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, ఇతర గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో

# అద్దె గదే దిక్కు

- అంధకారంలో పంచాయతీ సిబ్బంది విధులు
- కరెంటు సౌకర్యం లేక అవస్థలు
- అర్ధాంతరంగా నిలిచిన పంచాయతీ భవనం
- రెండున్నర ఏళ్లుగా కదలని పనులు
- రూ. 7.70 లక్షల బిల్లు చెల్లింపులు అయినా ఉదాసీనతే
- మందుబాబులకు అడ్డాగా మారిన అసంపూర్తి భవనం
- పనులు పూర్తి చేయాలని స్థానికుల డిమాండ్
- నోటీస్ జారీ చేస్తాం : ఎఇ



అద్దె గదిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి



అసంపూర్తిగా ఉన్న పంచాయతీ కార్యాలయ భవనం

**పెద్దేముల్, జులై 20, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులు కుమ్మక్కు కావడంతో ఏడాదిలో పూర్తి కావలసిన పనులు రెండున్నర ఏళ్ళు గడుస్తున్న పూర్తికావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారుల నిర్లక్షంతో ఇటు అధి.కారులు, అటు గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకు ఉదహారణగా పెద్దేముల్ మండలం దుగ్గాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయ భవనం. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో సుమారు రెండు న్నర సంవత్సరాల క్రితం దుగ్గాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 22 లక్షల నిధులు మంజూరు చేశారు. అప్పటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో సుమారు తొమ్మిది నెలల క్రితం రూ. 7.70 లక్షల వరకు మొదటి బిల్లు చెల్లింపులు కూడా చేశారు. రెండున్నర ఏళ్ళు గడుస్తున్న ఇంతవరకు భవన నిర్మాణం పూర్తికాక పోవడంతో పంచాయతీ కార్యదర్శి అద్దె గదిలో విధులు నిర్వహిస్తున్నారు. అద్దె గదిలో కరెంటు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శి పకిరప్ప వాపోతున్నారు. అర్థాంతరంగా పంచాయతీ భవన నిర్మాణం నిలిచిపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారింది. అంతేగాకుండా పందులకు, కుక్కలకు నిలయంగా మారింది. పలుమార్లు పంచాయతీరాజ్‌శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని నాయకులు, గ్రామస్థులు మండిపడుతున్నారు.

కాంట్రాక్టర్లతో సంబంధిత అధికారులు కుమ్మక్కై ఇటువైపు కన్నెత్తి చూడడంలేదని వాపొతున్నారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంలో అంతర్య మేమిటోనని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పంచాయతీరాజ్ శాఖ ఏఈ వినోద్‌ను వివరణ కోరంగా నాలుగైదు రోజుల్లో పనులు జరిగేలా చూస్తామని, లేదంటే సంబంధిత కాంట్రాక్టరుకు నోటీసు జారీ చేస్తామని అన్నారు.

